


# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 14-08-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 281 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# ఘనంగా గీతం 42వ వ్యవస్థాపక దినోత్సవం

## కైలాష్ సత్యార్థికి గీతం ఫౌండేషన్ అవార్డు







సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గీతం 42వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. నోబుల్ శాంతి బహుమతి గ్రహిత ( 2014), బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాటుపడుతున్న సామాజిక కార్యకర్త కైలాష్ సత్యార్థికి గీతం ఫౌండేషన్ అవార్డును గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ అందజేశారు. అవార్డు గ్రహీతకు జ్ఞాపికతో పాటు రూ.10 లక్షల రూపాయల నగదు బహుమతిని అందించి సన్మానించారు. ఈ సందర్భంగా కైలాష్ సత్యార్థి మాట్లాడుతూ నవభాతర నిర్మాణం అనేది ఉత్త నినాధంగా మిగిలిపోకూడదని సాంకేతికంగా ప్రగతి సాధిస్తూనే సమాజంలో ప్రతి ఒక్కరి పట్ల కరుణ, దయతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. పక్కనే ఉన్న వారి ఆర్తనాదాలను పట్టించుకోకుండా ప్రపంచీకరణ గురించి మాట్లాడటం సరికాదన్నారు. రోజు గడవని సామాన్యుల బాధలు, బాలలు, మహిళలపై జరుగుతున్న ఆఘాయి త్యాలను పునరావృత్తం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశంలో కోవిడ్ తర్వాతా ఉపాది అవకాశాలు కోల్పోయిన వారు తమ పిల్లలను విక్రయించడం, బాలకార్మికులుగా మార్చడం, బాల్య వివాహలతో బరువును దించుకునే ప్రయత్నం చేయడం ఆందోళన కలిగించిందన్నారు. పిల్లలను పశువుల కంటే హీనంగా విక్రయించే పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. మరోపక్క రష్యా, ఉక్రెయిన్

తరువాయి 2లో..

# స్వర్ణ యుగం మొదలైంది..

## మిమ్మల్ని చూసి దేశం గర్విస్తోంది : ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: కామన్వెల్త్ క్రీడల్లో పతకాలు సాధించిన భారత క్రీడాకారులతో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం భేటీ అయ్యారు. ప్రధాని అధికారిక నివాసంలో జరిగే ఈ కార్యక్రమంలో కొందరు మినహా దాదాపు విజేతలంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మీ అపూర్వ విజయాలు చూసి జాతి మొత్తం గర్విస్తోందని ప్రశంసించారు.

**స్వర్ణ యుగం మొదలైంది!**

"మీ షెడ్యూల్‌లో కొంత సమయాన్ని నాకు కేటాయించి నా నివాసానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. అందరు భారతీయుల్లాగే.. మీ గురించి మాట్లాడటం నాకూ గర్వంగా ఉంది. భారత క్రీడల్లో స్వర్ణ యుగం ఆరంభమైంది. ఇది కేవలం యువ శక్తి వల్లే సాధ్యమైంది. గడిచిన రెండు వారాల్లో అటు కామన్‌వెల్త్.. ఇటు చెస్ ఒలింపియాడ్ రూపంలో రెండు మెగా ఈవెంట్లు. కామన్‌వెల్త్ క్రీడల్లో చారిత్రాత్మక ప్రదర్శనతో పాటు చెస్ ఒలింపియాడ్‌కు మనం తొలిసారి ఆతిథ్యం ఇచ్చాము. ఈ మెగా ఈవెంట్‌లో విజయం సాధించిన వాళ్లందరికీ కూడా నా శుభాభినందనలు" అని ప్రధాని మోదీ విజేతలను కొనియాడారు. ఇక కామన్‌వెల్త్ క్రీడల్లో రజత పతకం సాధించిన భారత మహిళా క్రికెట్ జట్టు గురించి ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ బృందాన్ని ప్రశంసల్లో ముంచెత్తిన ఆయన.. స్వర్ణ పతక విజేత బాక్సర్ నీతూ ఘంఘస్, బ్యాడ్మింటన్ స్టార్, గోల్డ్ మెడలిస్ట్ పీవీ సింధు, క్రికెటర్ రేణుకా సింగ్‌తో పాటు రెజ్లర్ పూజా గెహ్లాత్ పేరును ప్రస్తావించారు.

**భేటీలు భేష్!**

అమ్మాయిలంతా శెభాష్ అనిపించు కున్నారని, దేశమంతా గర్వించేలా

తరువాయి 2లో..

# ప్రజల మేలు కోరే ప్రభుత్వాన్ని ఆదరించండి

*గడప గడపకు మన ప్రభుత్వం"*
*కార్యక్రమంలో ప్రజల నుంచి విశేష స్పందన*
*- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి*



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శనివారం 5వ జోన్ పరిధిలో, 56 వార్డులో పైడిమాంబ కాలనీ నందు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనందబాబు తో కలిసి బీగడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా అందుతున్నాయని ఆరా తీయగా... ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ఎంతో సంతోషంగా వారు తెలిపారు. మేయర్ ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలు పట్ల లబ్ది దారుల మనోగతాన్ని

తరువాయి 2లో..

# పలువురు ఐఏఎస్‌ల బదిలీ

## సీఎస్ సమీర్‌శర్మ ఉత్తర్వులు జారీ

**అమరావతి,** : రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ బదిలీలు తక్షణం అమల్లోకి వస్తాయంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ ఉత్తర్వులు జారీచేశారు. హ్యాండ్‌లూమ్స్, టెక్స్‌టైల్స్ డైరెక్టర్‌గా ఉన్న చదలవాడ నాగరాణిని సాంకేతిక విద్య డైరెక్టర్‌గా బదిలీ చేశారు. పోలా భాస్కర్‌ను సాంకేతిక విద్య డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతల నుంచి రిలీవ్ చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఉన్న ఎంఎం నాయక్‌ను హ్యాండ్‌లూమ్స్, టెక్స్‌టైల్స్ కార్యదర్శిగా బదిలీ చేశారు. ఆయనకు ఆప్కో వీసీ, ఎండీతోపాటు ఏపీ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు సీఈఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆప్కో ఎండీ, ఖాదీ-గ్రామీణ పరిశ్రమల శాఖ సీఈఓ బాధ్యతల నుంచి చదలవాడ నాగరాణిని రిలీవ్ చేశారు. ఇక బీసీ సంక్షేమ శాఖ

తరువాయి 2లో..




# భవిష్యత్తు తరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలి

## పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి మరియు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : భవిష్యత్తులో మానవాళికి మంచి వాతావరణం తో కలిసిన సమాజం అందించాలంటే నేటి నుంచి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలని పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులు మరియు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు . శనివారం బీచ్ రోడ్డు లో గల స్థానిక విశ్వ ప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా జీవీఎంసీ , విసిసిఐ ఉమెన్స్ వింగ్ మరియు ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ రహిత ఎగ్జిబిషన్ మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే రోజులలో పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ నిషేధించాలని , ప్లాస్టిక్ వినియోగం వల్ల భవిష్యత్తులో జరిగే నష్టాన్ని అరికట్టడానికి, అదే విధంగా సముద్ర జలచరాలకు కలిగే నష్టాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని

తరువాయి 2లో..

# ఘనంగా గీతం 42వ వ్యవస్థాపక దినోత్సవం





యుద్ధం కారణంగా 45 మిలియన్ల బాలలు జీవితం దుర్భల పరిస్థితులలోకి నెట్టబడిందని ఆవేధన చెందారు. యుద్ధమైన, రోగం ఐనా చివరికి దాని ప్రభావం బాలలు, మహిళలపైనే ఎక్కువగా పడుతోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితులలో మార్పు తీసుకురావలసిన బాధ్యత చదువుకున్నవారి పై ముఖ్యంగా నవతరం పై ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ జీవితంలో తామే హీరోగా భావించుకోవాలని ఉన్నతమైన కలలను కనడంతో పాటు వాటిని నిజం చేసుకునే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ గీతంను ప్రపంచ శ్రేణి విశ్వవిద్యాలయంగా మలచడానికి ప్రణాళికాయుతంగా కృషి చేస్తున్నామని తెలిపారు. విశ్వవిద్యాలయం కీలక పదవులలో మహిళ శాతాన్ని పెంచుతామన్నారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం మాట్లాడుతూ 42 సంవత్సరాలు పూర్తి చేసుకున్న విద్యా సంస్థ నేడు దేశంలోనే అత్యున్నత ఉన్నత విద్యా పీఠంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఆశయాలకు అనుగుణంగా విస్తరించిందని తెలిపారు. గీతం వార్షిక నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ కె.గంగాధరరావు, గీతం కేంపస్ లైఫ్ ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు. గీతం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా దేశ భక్తిని ప్రేరేపించే సంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

# ప్రజల మేలు కోరే ప్రభుత్వాన్ని ఆదరించండి

తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారిని కలుసుకోవడంతో పాటు తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి సంతకం చేసిన ఉత్తరాన్ని, బుక్ లెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తర్వాత జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, వైయస్సార్ సున్నా వడ్డీ, డ్వాక్రా రుణమాఫీ పథకం ద్వారా మూడేళ్ళలో మూడు లక్షలకు పైగా మా కుటుంబానికి లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేసింది. ఇలాంటి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ బాసటగా ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు. మరో లబ్ధిదారులు సుశీల అనే మహిళ మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో మాకు ఇంటి పట్టారాలేదని, ప్రస్తుతం అప్లై చేసినప్పటికీ ఇంటి పట్టా పొందలేదని నగర మేయర్ దృష్టికి తీసుకురాగా... వెంటనే వారు స్పందించి... మీకు అర్హత ఉంటే తప్పకుండా వస్తుందని, అక్కడే ఉన్న సచివాలయ సిబ్బందితో... ఈమె దరఖాస్తును పరిశీలించి 90 రోజుల లోపల ఇంటి పట్టా అందించి తమకు తెలియజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం" ముఖ్య ఉద్దేశం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అర్హత ఉన్న వారు ఎవ్వరూ కూడా సంక్షేమ పథకాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న పథకాలపై ప్రతి కుటుంబంతో వాట్లాడుతూ.... కరోనా కష్ట కాలంలోనూ ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపలేదని....అమ్మఒడి, వైయస్సార్ పించన్ కానుక, వైయస్సార్ చేయూత వైయస్సార్ ఆసరా, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, వైయస్సార్ వాహనమిత్ర, వైయస్సార్ వసతి దీవెన, వైయస్సార్ విద్య దీవెన, పేదలందరికీ ఇల్లు వంటి సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరిస్తూ... గడపగడపకు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనందబాబుతో కలిసి ఆమె పర్యటన సాగింది.

దేశంలో ఎక్కడా లేని విధంగా కుల, మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. మూడేళ్ల పాలనలో మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నవరత్నాల రూపంలో ప్రవేశ పెట్టి అమలు చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఏదో ఒక పథకం ద్వారా ప్రతి గడపకు రూ.50 వేల నుంచి రూ.3 లక్షల వరకు లబ్ది చేకూరిందని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటైన సచివాలయ వ్యవస్థ ద్వారా.... ఏ సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కారం అవుతున్నాయని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వాలంటీర్లు చక్కగా వివరించి.. లబ్ది చేకూరుస్తున్నారు. అంటూ.. సంతోషాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు ఆలోచించే ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డిని కలకాలం ఆయనే ముఖ్యమంత్రి గా ఉండాలని ప్రజలు ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సచివాలయం సెక్రటరీలు, వాలంటరీలు, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా



మధురవాడ (విజయ భాను న్యూస్) : కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు శనివారం మధురవాడ లో ఘనంగా నిర్వహించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జివిఎంసి జోన్ 2 పరిధి 6వ వార్డు లో వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన హర్ ఘర్ తిరంగా ఓ పవిత్రమైన కార్యక్రమమని, స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు త్యాగాలు చేశారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు గడిచిన నేపథ్యంలో స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశ గొప్పతనాన్ని భావితరాలకు తెలిసే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె.వి.ఆర్ గురునాథ్, రెడ్డి సత్యనారాయణ, బలరాం, సర్వ దేవుళ్ళు, గిరిబాబు, పోతిన నానాజీ, అప్పల్ రెడ్డి, చిన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పలువురు ఐఏఎస్‌ల బదిలీ

ముఖ్య కార్యదర్శి జి. జయలక్ష్మికి సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. మిషన్ క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్స్ కమిషనర్‌గా ఉన్న కాటంనేని భాస్కర్‌ను పాఠశాల విద్యా శాఖ పరిధిలోని పాఠశాల మౌలిక వసతుల కమిషనర్‌గా బదిలీ చేశారు.

తదుపరి ఉత్తర్వులిచ్చే వరకు కాటంనేని భాస్కర్ మిషన్ క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్స్ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తారు. అలాగే, బి. శ్రీనివాసరావును సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు శ్రీనివాసరావుకు రైతుబజార్ల సీఈఓగా పూర్తి అదనపు బాధ్యతల్లో కొనసాగనున్నారు.

## అన్ని రంగాలలో దివ్యాంగులు ముందుండాలి

## నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం : ప్రతి రంగంలో వివిధ ప్రతిభావంతులు ముందుండాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం లో జరిగిన రాష్ట్ర స్థాయి ఆంధ్ర ప్రదేశ్ పారా బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వివిధ ప్రతిభావంతులకు మెడల్స్ ను అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో ముందుండాలని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో 13 జిల్లాల నుండి పారా బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొని ఎంతో ఓర్పుతో ఆడి వారి ప్రతిభను కనబర్చిన దివ్యాంగుల ను మేయర్ అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దివ్యాంగుల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, నెలకు మూడు వేల రూపాయల పింఛన్, ఉద్యోగ కల్పనలో వారి రిజర్వేషన్ అమలు చేయడం, చదువుకునేందుకు రాయితీలు మొదలైనవే అమలు చేస్తున్నారని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# స్వర్ణ యుగం మొదలైంది..

## మిమ్మల్ని చూసి దేశం గర్విస్తోంది : ప్రధాని మోదీ

చేశారని కొనియాడారు. అయితే, పూజా కాంస్యానికే పరిమితమైనందుకు కన్నీరు పెట్టుకున్నపుడు తాను వెంటనే స్పందించానన్న ప్రధాని మోదీ.. పతకం సాధించి దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసినందుకు ఆనందించాలే తప్ప బాధపడవద్దంటూ క్రీడాకారులకు సూచించారు. కామన్‌వెల్త్ గేమ్స్‌లో సీనియర్ అథ్లెట్లు ముందుండి నడిస్తే.. యువ ఆటగాళ్లు వారి స్ఫూర్తితో పతకాలు సాధించారని కొనియాడారు.

ప్రతిష్టాత్మక క్రీడా వేదికపై త్రివర్ణ పతాకం రెపరెపలాడినపుడు గర్వంతో గుండె ఉప్పొంగిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాగా యూకేకు బయల్దేరే ముందు కూడా క్రీడాకారులతో ప్రధాని మోదీ భేటీ అయిన విషయం తెలిసిందే. దేశాన్ని గర్వపడేలా చేస్తామని అప్పుడు తనకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారంటూ ప్రధాని మోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

ఇక ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్‌లో జరిగిన కామన్‌వెల్త్ క్రీడల్లో భారత్ 22 స్వర్ణాలు, 16 రజతాలు, 23 కాంస్యాలు (మొత్తం 61 పతకాలు) సాధించి నాలుగో స్థానంలో నిలిచింది. రెజ్లింగ్‌లోనే మనకు 6 స్వర్ణాలు సహా మొత్తం 12 పతకాలు వచ్చాయి.

# భవిష్యత్తు తరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలి



అన్నారు. వాతావరణ కాలుష్యం లేకుండా ఉండే వస్తువులను వినియోగించాలని, అదేవిధంగా భూమిలో కలిసిపోయే వస్తువులను వినియోగిస్తూ ,మన తోటివారిని కూడా ప్లాస్టిక్ రహిత వస్తువులు వినియోగించే విధం గా చైతన్యం తీసుకురావాలని అన్నారు . అంతకు ముందు మంత్రి ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్సును సందర్శించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి , పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ , జీవీఎంసీ కమీషనర్ లక్ష్మి షా, గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.








## రెడ్ క్రాస్ చైర్మన్ డా.వై.శివ నాగేంద్రరెడ్డి ఆధ్వర్యంలో

# ఆజాది కా అమృత్ మహోత్సవ వేడుకలు




విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, విశాఖపట్నం జిల్లా శాఖ ప్రెసిడెంట్ కలెక్టర్ ఏ.మల్లిఖార్జున సూచనలు మేరకు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డా.వై శివ నాగేంద్రరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆజాది కా అమృత్ మహెూత్సవ వేడుకలు ఈ క్రింది విధముగా నిర్వహించటం జరిగింది.

1) 75 సంవత్సరాల స్వతంత్ర ఉత్సవదిన సందర్భముగా జరుపుకుంటున్న ఈ అజాది కా అమృత్ మహెూత్సవంలో జూనియర్ / యూత్ రెడ్ క్రాస్ యూనిట్స్ వాలంటీర్స్ మరియు లైఫ్ మెంబెర్స్ సంయుక్తంగా ఆజాది కా అమృత్ మహెూత్సవమును దాదాపు 300 మంది విద్యార్థులతో మహా ర్యాలీగా నిర్వహించటం తో పాటు ముఖ్య అతిథిగా మహారాణిపేట సి.ఐ. సోమశేఖర్ విచ్చేసి ర్యాలీని ప్రారంభించారు.

2) భారత దేశ స్వాతంత్ర ఉద్యమం పైన అవగాహన కల్పిస్తూ 75 సం. వసంతాల వేడుకలను 300 వందల జాతీయ జెండాలతో, సారె సరే జహన్ సే అచ్చా అని దేశ గొప్పతనాన్ని పాట రూపములో వినిపిస్తూ భారత పౌరులైన ప్రజలందరికి స్వతంత్ర దినోత్సవ శుభాకంక్షాలు తెలియజేస్తూ జిల్లా రెడ్ క్రాస్ బ్రాంచ్ నుండి కలెక్టర్ ఆఫీస్, కెజిహెచ్ హాస్పిటల్ రోడ్డు మీదుగా జగదాంబ కూడలి వైపుగా జడ్జీ కోర్ట్ వరకు ఈ ర్యాలీని నిర్వహించటం జరిగింది.

3) జిల్లా పరిషద్ హై స్కూల్, ఎండాడ, జెఆర్సి వాలంటీర్స్ స్కూల్ నుండి గ్రామంలో వీధీ మార్గములు నుండి ఎండాడ పోలిస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి కూడలి నందు మానవహర ర్యాలీని చేశారు మరియు దండుబాజారు ఎండివిఎం హై స్కూల్ పిల్లలు హాజరయ్యారు. ఇందులో జోసెఫ్ కాలేజీ, ఎన్ఎస్ఆర్ఐటి ఇనిస్టిట్యూషన్ ఆఫ్ కాలేజీ, మిసెస్ ఏవిఎన్ కాలేజీ, ఏ.ఎస్.రాజా కాలేజీ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

4) రోలుగుంట, పరిషద్ హై స్కూల్ లో జెఆర్సి విద్యార్థులతో నుండి హైస్కూల్ టు విలేజి అంతా 75 ఫీట్ ఫ్లాగ్‌తో వరకు ర్యాలీ చేయటంతో పాటు విద్యార్థులకు,
1)మొక్కలు పంపిణీ
2) మొక్కలు నాటడం.
3ఎస్సె రైటింగ్ 4) డ్రాయింగ్ కాంపిటేషన్
కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమములో ఎమ్మెల్యే ధర్మశ్రీ పాల్గొన్నారు.

5) విశాఖపట్నం పోర్ట్ లో బ్లడ్ డొనేషన్ క్యాంపు చేయటం జరిగింది.ఈ క్యాంపు లో మొత్తము 30 మంది ముందుకి వచ్చి రక్తదానం చేసారు.

ఈ కార్యక్రమములో కార్యదర్శి పి. రవికుమార్,జెఆర్సి/వైఆర్సి ఇంచార్జ్ ఎం.డీ. రహీంతుల్లా, పి ఆర్ ఓ కె ఎల్ రావు, కోఆర్డినేటర్స్ ఐ. టి. దిలీప్ కుమార్, జెఆర్సి/వైఆర్ఇ నోడల్ ఆఫీసర్స్, హెూమ్ లెస్ షెల్టర్ మేనేజర్స్ మురళి, సంతోష్, వాలంటీర్స్, రెడ్ క్రాస్ స్టాఫ్ మెంబెర్స్ పాల్గొన్నారు.




## ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

### డాక్టర్ చింతకాయల సుజాత ముత్యాలు



పరవాడ (విజయభాను న్యూస్) : ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాలు అర్పించి మన భారత దేశానికి స్వాతంత్రం సాధించి నేటికీ 75 సంవత్సరాలు పూర్తవుతున్న శుభ సందర్భంలో,ఆజాదీ కా అమృత్ మహెూత్సవాల్లో భాగంగా అన్ని గ్రామాల్లో, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుదామనీ ముత్యాలమ్మపాలెం సర్పంచ్ డాక్టర్ చింతకాయల సుజాత ముత్యాలు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ పాలెం ఎంపిటీసి సభ్యురాలు అరిజిల్లి దేవి రవి,పరవాడ మండల కో ఆప్షన్ మెంబరు మైలపల్లి అప్పన్న,స్కూల్ ప్రధానో పాధ్యారాలు, పంచాయతీ సెక్రటరీ సోము నాయుడు గారు,గ్రామ సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగు నీరుకు కట కటలాడుతున్న సరియా గ్రామస్తులు




అనంతగిరి, విజయభాను న్యూస్ : అనంతగిరి మండలం సరియా గ్రామంలో తాగునీటి కి నానా ఇబ్బందులు పడు తున్నారు. 30, కుటుంబాలు త్రాగునీరు లేక చాలా ఇబ్బందులు పడు తున్నామని గత రెండు సంవత్సరాలు గా గెడ్డ నీరు త్రా గుతూ జ్వరాలు భారిన పడుతున్నామని గిరిజనులు వాపోతున్నారు గ్రామంలో ఉన్న తాగునీటి పథకం పని చేయకపోవడతో ఇబ్బందులు పడుతున్నామని మహేష్. తెలిపారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకుని తాగునీటి అవసరాలను తీర్చాలని కోరుతున్నారు.

## నాయి బ్రాహ్మణుల పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చారిత్రాత్మక మైన నిర్ణయం తీసుకున్నారు

### బీసీ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు,ఎంబిసి సంక్షేమ సంఘం రాష్ట్రఅధ్యక్షుడు అనచంద్ర ప్రసాద్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అత్యంత వెనుక బడిన కులాలకు చెందిన నాయి బ్రాహ్మణుల పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చారిత్రాత్మక మైన నిర్ణయం తీసుకున్నారని బీసీ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు, ఎంబిసి సంక్షేమ సంఘం రాష్ట్రఅధ్యక్షుడు అనచంద్ర ప్రసాద్ అన్నారు. విశాఖ జిల్లా పెందుర్తి ఎంబీసీ కార్యా లయంలో శు క్రవారం అనచంద్ర ప్రసాద్ మీడియా తో మాట్లాడుతూ నాయి బ్రాహ్మణు లను కులం పేరు పెట్టి దూషించినా, కుల వివక్షత చూపించినా చట్టరీత్యా సెక్షన్ 1860 యాక్ట్ ప్రకారం శిక్షించేలా జీవో విడుదల చేయడం పట్ల అన్ని వర్గాల నుండి హర్షం వ్యక్తం అవుతోంద న్నారు.ఎంబీసీ కార్పొరేషన్ లో ఉన్నసంచార జాతులు అత్యంత దయ నీయంగా, కులం పేరు చెప్పుకోవడానికి సిగ్గుపడే పరిస్థితుల్లో జీవిస్తున్నాయని ఆవేదనగా చెప్పారు.కుల దూషణ, కుల వివక్షతను అనుభవిస్తూ సభ్యసమాజానికి దూరంగా బతుకుతున్న బడుగు బలహీన సంచార జాతులు సుమారు రాష్ట్రంలో 32 కులాలు ఉన్నాయ న్నారు.ప్రతి కులాన్ని గుర్తించ వలసిన అవసరం ఉంద న్నారు. ఎంబిసిలకు అట్రాసిటీ యాక్ట్ అమల య్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభు త్వాన్ని కోరారు. అడగగానే వరాలిచ్చే జగన్మోహన్ రెడ్డి ని ఒప్పించి అట్రాసిటీ యాక్ట్ అమలయ్యేలా అధికారంలో ఉన్న ఎంబిసి కులాల నాయకులు చిత్తశుద్ధితో పనిచేయా లని కోరారు.అట్రాసిటీ యాక్ట్,200 యూనిట్ల ఉచిత కరెంటు,గృహనిర్మాణం పథకంలో లక్ష రూపాయల సబ్సిడీ అదనంగా సంచార జాతుల బందు పథకం లాంటి స్కీమ్స్ ఎంబిసి సంచార జాతులకు కల్పించాలని డిమాండ్ చేసారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని,వారికి అండగా నిలబడతామని,ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి హక్కులు సాధిస్తామని అనచంద్ర ప్రసాద్ అన్నారు.ఈ సమావేశంలో పలువురు బిసి,ఎంబిసి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాంనగర్ మెయిన్ రోడ్డు శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో శ్రీ పేజావర అదోక్షజ మఠం వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ విశ్వేశ తీర్థ స్వామీజీ దివ్య ఆశీస్సులతో శ్రీశ్రీశ్రీ విశ్వ ప్రసన్న తీర్థ మంగళ శాసనము లతో ఘనంగా శ్రీ రాఘవేంద్ర స్వామి వారి 351వ ఆరాధన ఉత్సవం నిర్వహించారు ఆలయ అర్చకులు మధ్వ సంప్రదాయంలో అభిషేకం నిర్వహించి శ్రీ రాఘవేంద్ర బృందావనాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ పవన్ కుమార్ ఆచార్య ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ అర్చకులు భక్తులు పాల్గొన్నారు విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదములు అన్న ప్రసాదము వితరణ చేశారు. ఆకొండి వెంకటరావు వారి బృందం పురందరదాసు సంకీర్తనలు మధురంగా ఆలపించారు.

## ఇండియన్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్‌లో స్వాతంత్రోద్యమ ఘట్టాలతో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు





విశాఖపట్నం(విజయభాను న్యూస్) : ఇండియన్ బ్యాంక్ డాబాగార్డెన్స్ మెయిన్ బ్రాంచ్‌లో స్వాతంత్రోద్యమ ఘట్టాలతో ప్రముఖమైన ఫోటోలతో బ్రాంచి ఆవరణలో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బ్రాంచి చీఫ్ మేనేజర్ సంతోష్‌కుమార్ ప్రారం భించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ ఎగ్జిబిషన్ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింద న్నారు.స్వాతంత్రోద్యమ కాలంలో మన నేతలు పోరాడిన ఘట్టా లను కళ్ళకు కట్టినట్లు ఈ చిత్రాలను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఈ కార్య క్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది, కస్టమర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలు టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు నగదు అందజేసిన కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



ఆనందపురం (విజయభాను న్యూస్) : విజయభాను న్యూస్ స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో స్వాతంత్ర్య వేడుకలకు సంకే తంగా ముందుగానే వివిధ కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థుల చేత జాతీయ జెండాలు పట్టుకుని ప్రజలను చైతన్యపరిచే విధంగా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ ని వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ప్రారంభించి మాట్లాడారు. . విద్యార్థులలో దేశభక్తి పెంచేలా కార్య క్రమాలు చేపట్టాలని కోరారు. దేశ సార్వభౌమత్వం, జాతి సమైక్యత పౌరుల్లో చాటిచెప్పాలని కోరారు. అనంతరం కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ తన సొంత నిధులు సమ కూర్చి పదవ తరగతి ఫలితాలు టాపర్లుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులను సన్మానించి ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి. శ్రీనివాసరావు, ఇన్చార్జి హెచ్ఎం కె.రామకృష్ణ పట్నాయక్, పోరాం రవి ప్రసాద్, జి.శంకర్ రావు, మాలతి, బంగారం తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16 నుంచి 19 వరకు ఇంటర్నేషనల్ పాస్టర్స్ సదస్సు - నేడు బ్యాంకాక్ కు డాక్టర్ టైటస్ పయనం



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : ఇంటర్నేషనల్ పాస్టర్స్ అండ్ లీడర్స్ కాన్ఫరెన్స్ -2022 (అంతర్జాతీయ కాపర్లు, నాయకులు సదస్సు) ఈనెల 16 నుంచి 19 వరకు బ్యాంకాక్ లో జరగనున్నట్లు నిస్సి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ జి. టైటస్ తెలిపారు.ప్రతి సంవత్సరం ఈ సదస్సు వివిధ దేశాల్లో జరుగుతూ వస్తుందని ఈ సంవత్సరం బ్యాంకాక్ దేశంలో ఇంటర్నేషనల్ పాస్టర్, లీడర్స్ కాన్ఫరెన్స్ లో జరుగుతుందన్నారు .ఈ సదస్సుకు ప్రపంచంలో ఉన్న వివిధ దేశాల నుంచి అనేకమంది దైవజనులు, క్రైస్తవుల లీడర్స్ పాల్గొంటారన్నారు. ఇది చాలా ఉన్నతమైన ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయబడిన సదస్సు అన్నారు. మన ప్రాంతం నుంచి నన్ను ఎంపిక చేసినందుకు ఈ బ్యాంకాక్ దేశ బృందానికి ఆయన ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సు కోసం ఆదివారం బ్యాంకాక్ వెళ్తున్నట్లు టైటస్ తెలిపారు. ఈ సందర్భంగా టైటస్ ను మండల పాస్టర్స్ ఫెలోషిప్ సంఘ కాపరులు అభినందించారు.

## ఘనంగా ఆజాదిక అమృత్ మహెూత్సవం

### స్వాతంత్ర్య సమర యోధులు నిత్య స్మరనీయులు
### బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు




అల్లూరి సీతారామరాజు జిల్లా,విజయభాను. పాడేరు పట్టణం లో సంఘ్ పరివార్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిం చిన తిరంగా ర్యాలీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు నిత్య స్మరనీయులు అన్నారు, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన వారిలో ప్రధమ పాత్ర గిరిజన ప్రజలదే అన్నారు, కొమరం భీమ్, బిర్స ముండా, గాం గంటం దొర, గాం మల్లు దొర ఇలా 25 మంది గిరిజన నాయకులు స్వాతంత్ర్యం కోసం వాళ్ళ ప్రాణాలు అర్పించారు అన్నారు, గిరిజన యువత వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు పాంగి రాజారావు, కూడ కృష్ణ రావు, శాంత కుమారి, శరభ వేమన, ఎం.గోపాల పాత్రుడు, పి.మత్స్య కొండ బాబు, వి. అబ్బులు, పి. రవిచంద్ర, చిన్నయ్య అనంతయ్య పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## భాషా నైపుణ్యాలపైనే దృష్టి

ఈ మధ్య ఒక వీడియో వైరలయింది. అందులో ఆరేండ్ల వయస్సు పాప తన వయస్సు వారికి, ఇతర పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలు ఒకటి తరువాత ఒకటి సబ్జెక్టులు గుప్పిస్తుంటే ఎంత కష్టంగా ఉందో ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి చక్కగా వివరించింది. నిజానికి ఆమె ముద్దు మాటల్లో మన విద్యావ్యవస్థలో ఉన్న లోపాలు, చేయవలసిన మార్పులు తెలుస్తున్నాయి.

భాష నేర్చుకోవటం, సాంకేతిక అంశాలు నేర్చుకోవటం కంటే భిన్నంగా ఉంటుంది. దానికి హృదయ స్పందన అవసరమవుతుంది. ఇది పాఠశాల స్థాయిలోనే ఎదుగుతున్న వయస్సు వారికి అబ్బుతుంది. 14 సంవత్సరాల తర్వాత భాషలు నేర్చుకోవటం కష్టమవుతుందని పరిశోధనలు నిరూపించాయి.

మన దేశం ఒకే భాషా సంస్కృతుల వ్యవస్థ కాదు. శతాబ్దాల తరబడి వివిధ రాజ్యాలుగా ఉండి, వివిధ భాషలు, సంస్కృతులు, విదేశీ దండయాత్రల ఫలితంగా వివిధ మతాలు ఏర్పడిన వైవిధ్యభరిత ఉపఖండం. ఇంగ్లీషు ద్వారా బోధన మొదలైన తరువాత 1947 దాకా రాజకీయ కారణాలతో ప్రాంతీయ భాషలను కొంతవరకు నిర్లక్ష్యం చేయటం జరిగింది. అయితే విద్య అందరికీ అందించటంలో విఫలమైన (స్వాతంత్ర్యానంతరం కూడా) ప్రభుత్వాల వల్ల ఈ భాషలకు మేలు జరిగి, ఇంకా వాడుక భాషలుగానే ఉన్నాయి. కానీ ఈ వైవిధ్యాన్ని అర్థం చేసుకోని విద్యావేత్తల వల్ల సమాజంలో చాలా ప్రతికూలతలు, వైరుధ్యాలు పెరిగాయి. భాషల ఔన్నత్యంపై అవగాహన ఉన్న విద్యావేత్తలు ఈ డబ్బు ఏండ్లుగా మొత్తుకుంటున్నా భాషా బోధన మెరుగుపడలేదు, భాషా విధానాన్ని సరిగా రూపొందించలేదు. ఈ వైఫల్యం వ్యాసం మొదట్లో చెప్పిన పాప వీడియోలో తేటతెల్లమైంది. నిజానికి కొవిడ్ మహమ్మారి చాలా విషయాల్లో మన కళ్ళు తెరిపించింది. ఈ ఏడాది కాలం ఆన్‌లైన్ టీచింగ్‌తో మనం పాఠశాల విద్యార్థులను ఎలా తీర్చిదిద్దగలిగి ఉండవచ్చో విశ్లేషిద్దాం!

మన దేశంలో ప్రతి విద్యార్థి ఎదుర్కొనే సమస్య భాషా నైపుణ్యాలు. ప్రపంచ భాష అయిన ఇంగ్లీషు తప్పనిసరిగా నేర్చుకోవలసినదే. దానికి తోడు దేశ భాష నేర్చుకోవాలి. అయితే దేశంలో చాలామందికి ఎందుకూ పనికిరాని హిందీని రాష్ట్ర భాషగా నిర్ణయించటం వల్ల విద్యావ్యవస్థ మీదే కాక చిన్నపిల్లల వ్యక్తిత్వ వికాసం మీద కూడా దెబ్బ పడింది. దాని బదులు సంస్కృతం, ఉర్దూ భాషలను రాష్ట్ర భాషలుగా గుర్తించి వాటిలో ఒకటి, ఇంగ్లీషు, మాతృభాషలను త్రిభాషా సూత్రంలో చేర్చి ఉంటే ఇంత గందరగోళ పరిస్థితి ఉండేది కాదు. ఎందుకంటే ఉర్దూ మాతృభాష అయినవారు మూడో భాషను ఎన్నుకోవచ్చు. అది పర్షియన్ గానీ, అరెబిక్ గానీ అవ్వచ్చు. ఇతర భారతీయ భాషలన్నీ సంస్కృతం నుంచి పుట్టినవే గనుక వారికీ సులభమయ్యేది. పైగా పాఠశాల స్థాయిలో సంస్కృతం నేర్చుకోవడం వల్ల ముఖ్యమైన లాభాలు రెండున్నాయి. ఒకటి సంస్కృత భాష నేర్పినప్పుడు కూడా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే అంశాలే ఉంటాయి.

ఉదాహరణకు పంచతంత్ర కథలలో నీతి, నిజాయితీ, త్యాగం, మంచితనం, ధైర్యం, సమాజ స్పృహ ఉంటాయి. మోసం, అసత్య ప్రవర్తన, చెడు మొదలైన వాటిని ఎట్లా రూపుమాపాలి వంటి అంశాలు ఉంటాయి. వీటిని చదువడం వల్ల పిల్లల వ్యక్తిత్వం అలవోకగా ఎదుగుతుంది. మంచీ-చెడూ, ధర్మం-అధర్మం, నీతి-అవినీతి మధ్యనున్న వ్యత్యాసం అర్థం చేసుకోవటమే కాక మంచి వ్యక్తులుగా వారిని రూపుదిద్దుకునేట్టు చేస్తాయి ఈ కథలు. ఇంకా సుభాషితాలు ఒక్కో పద్యం ఒక్కో రత్నం. అయితే వీటిని పాఠశాల స్థాయిలో చెప్పాలంటే భాషా నైపుణ్యాల బోధన మీద కూడా దృష్టి ఉండాలి. ఇది జరిగితే పిల్లలు తమ సంస్కృతిని అవగాహన చేసుకుంటారు. ఇంగ్లీష్ మీడియంలోనే చదువుకున్న తమిళ, మలయాళ విద్యార్థులకు, తెలుగు విద్యార్థులకు ఉండే వ్యత్యాసం చూస్తే ఈ విష యం అర్థమవుతుంది.

**ఖద్యతే చాసాం నామరూపే, పురుష ఇత్యేవం ప్రోచ్యతే, స ఏషోకలో అమృతో భవతి**



ప్రశ్నోపనిషత్ 6-5

పురుషుడి నుండే పుట్టి ఉన్న పదహారు కళలు పురుషునిలోనే అణగిపోతాయి. దీనికి ప్రశ్నోపనిషత్తు ఒక ఉదాహరణను ఇచ్చుచున్నది. గంగా యమునా గోదావరి మొదలైన అన్ని నదులూ ప్రవహించి ప్రవహించి చివరికి సముద్రమును చేరుకొని సముద్రములో ఒక్కటైపోయి సముద్రమనే పిలువబడతాయికదా? ఈ విధముగనే ప్రాణాది సకల కళలూ పురుషునినుండి పుట్టి తుదకు పురుషునిలోనే కరిగిపోతాయి. అవిద్యావస్థలో అన్ని కళలూ ఆత్మనుండే వచ్చి వున్నాయి అని ఉపనిషత్తులలో చెప్పివున్నారు. అయితే పరమార్థముగా చూచినపుడు అన్నియూ ఆత్మే అయిపోతాయి. ఉపనిషత్తులలో తెలిపినట్లుగా ఆత్మను సరిగ్గా అర్థముచేసుకొనినచో అప్పుడు అన్ని కళలూ ఆత్మయందే లయమైపోతాయి. అప్పుడు నామరూపములు ఆత్మలోనే కరిగిపోతాయి. ఆత్మ కంటే భిన్నముగా కళలు వుండనే వుండవు. ఆత్మజ్ఞానముతో మాత్రమే కళలన్నియూ ఆత్మలయందే లయమవుతాయి

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

## సుమారు రూ. 1.18 కోట్లతో పలు ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరాభివృద్ధే ప్రథమ కర్తవ్యంగా పనిచేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె 5వ జోన్, 56 వార్డులోని ఎల్లమ్మ వీధి, గవర కంచరపాలెం తదితర ప్రాంతాలలో కళ్యాణ మండపం, సామాజిక భవనాలు, వివిధ గెడ్డలు ఆధునీకరణ కొరకు సుమారు రూ.1.18 కోట్ల రూపాయలతో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనందబాబు, వార్డు కార్పొరేటర్ శరగడ రాజశేఖర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నాన్ని పరిపాలనా రాజధాని చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారని ఇటువంటి నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు ఆయన సారథ్యంలో ప్రజా ప్రతినిధులతో కలిసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. 56వ వార్డులో ప్రత్యేకంగా ప్రజలకు అవసరమయ్యే మౌళిక వసతుల కొరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అవి వివిధ దశలలో ఉన్నాయని, రానున్న రోజుల్లో ఈ వార్డుని మరింత అభివృద్ధి పరిచేందుకు ప్రజా ప్రతినిధులతో కలిసి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఆర్ జి వి కృష్ణ, కార్యనిర్వాహక ఇంజనీరు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, సచివాలయ కార్యదర్శులు, వైఎస్ఆర్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పోటీ చేస్తా.. పార్టీ ఆదేశిస్తే ఎక్కడి నుంచైనా రెడీ: జీవితా రాజశేఖర్

మోత్కూరు: తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని ఉందని, పార్టీ ఆదేశిస్తే ఎక్కడి నుంచైనా పోటీ చేస్తానని సినీనటి జీవితా రాజశేఖర్ అన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర యాదాద్రి జిల్లా మోత్కూరు మండలం పొడిచేడుకు చేరుకున్న సందర్భంగా జీవిత కూడా పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌తో కలిసి తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీనే దేశాన్ని కాపాడగలరని నమ్మి భాజపాలో చేరానని వివరించారు. భాజపా రాష్ట్ర అధినేతగా బండి సంజయ్ ఎంతో కష్టపడి పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. "ఇద్దరు ఆడపిల్లల తల్లిగా మహిళల కష్టాలు తెలిసిన దాన్ని. తెలంగాణలో తెరాస ప్రభుత్వం చేస్తున్న పాలన ఏవిధంగా ఉందో అందరికీ తెలిసిందే. ప్రజలు ఎంతో కష్టపడుతున్నారు. పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించి.. పార్టీ కార్యక్రమాలకు హాజరవుతా. బండి సంజయ్ ప్రజా సంగ్రామయాత్రకు మద్దతు తెలిపేందుకే పాదయాత్రలో పాల్గొన్నా. సంజయ్ ఎంతో సమర్థవంతమైన నాయకుడు.. ప్రజల్లోకి ఆయన వెళుతున్న తీరు అద్భుతం" అని జీవితా రాజశేఖర్ అన్నారు.

# కవి సమయం

## చెట్టు పేరు చెప్పి కాయలు అమ్మరాదు

మనిషి పుట్టుకతోనే గొప్పవాడు కాడు, కాలేడు, కాబోడు. సహజంగా గొప్పవారికి పుడితే వారి వారసులుగా సంపద, హోదా లభిస్తాయి. కానీ అందరికీ అలా జరుగుతుందనేది లేదు. విధి ఎదురు తిరిగితే తన కన్నవారి నుంచి ఎటువంటి సహాయం, వారసత్వం లభించకపోవచ్చు. ఉదాహరణకు సూర్యుడి పుత్రుడయిన కర్ణుడు విధి లిఖతమున సూతపుత్రుడిగానే జీవితాన్ని గడుపవలసి వచ్చింది. అప్పుడు కేవలం అతని స్వంత శక్తి సామర్థ్యాలే అతన్ని గొప్పవాడిగా నిలబెట్టాయి. కాబట్టి మా వంశం అంత గొప్ప ఇంత గొప్ప అనుకోవడం మానుకోవాలి. అలాగే వారసత్వంగా దేనినైనా ఆశించడం కూడా మానుకోవాలి. స్వంతంగా మన శక్తి సామర్థ్యాలను పెంచుకోవాలి. కానీ అలా అనుకుని కేవలం తమ స్వంత శక్తిపై ఆధారపడేవారు ఈ రోజుల్లో ఎందరున్నారు. అందరూ ప్రతిపనికీ సిఫార్సుతోనే వస్తున్నారు. దేశంలో ఇంకా వారసత్వ జాడ్యము నశించలేదు. ఎంతో కొంత పలుకుబడి ఉన్నవాళ్లకే అవకాశాలు దక్కుతున్నాయి. ఉన్నవారు ఇంకా పెద్దవారవుతున్నారు. లేనివారు ఇంకా దరిద్రులుగా మారుతున్నారు. ఇది కొనసాగుతూనే వుంది. ఇది ఆగాలంటే మనలోనే చైతన్యం రావాలి. ఎవరిదో పేరు లేనిదే మనమేమీ సాధించలేమా అని ఆలోచించాలి. సిఫార్సుతో పైకి రావడం పనిచేయించుకోవడం ఆత్మవంచనే తప్ప మరొకటి కాదు. ఈ విషయాన్ని గురించి ఓ శతక కవి ఏం వ్రాశాడో చూడండి.

ఎంతటి మహనీయునకు ఉద్భవించిన
తలవ్రాత మార్చంగ తరముగాదు
సూర్యుని పుత్రుండు సూత పుత్రుడుగాదె ?
మంచి మాట వినుర మానవుండ !

...రచన
వడ్లమాని అన్నపూర్ణ

# పంచాంగం

మాసం : శ్రావణ; తిథి: తదియ రా.2.08; రోహిణి ఉ.6.45; ఉ.వ.9.12 ల 10.45.

**ఆదివారం 14-08-2022**

a **మేషం** : దైవ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉపాధ్యాయులకు, మార్కెట్ రంగాలవారికి ఆందోళన తప్పదు. ఎల్ఐసీ, పోస్టల్ ఏజెంట్లకు శ్రమాధిక్యత, ఆందోళన తప్పవు. విద్యార్థులకు మిత్ర బృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. b **వృషభం** : ఆర్థిక విషయాలలో మీ లెక్కలు తారుమారు కాగలవు. ఉద్యోగస్తులకు యూనియన్ వ్యవహారాల వల్ల క్షణం తీరిక ఉండదు. స్త్రీలు కొన్ని విషయాలను పట్టించుకోకపోవడం శ్రేయస్కరం. సొంతంగా ఏదైనా వ్యాపారం చేయాలనే మీ ఆలోచన అమలులో పెడతారు. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. c **మిథునం** : ప్రింటింగ్, స్టేషనరీ రంగాలవారికి సదవకాశాలు లభిస్తాయి. కొబ్బరి, పండు, పూలు, చిరువ్యాపారాలకు లాభదాయకంగా ఉంటుంది. డబ్బులు మంచినీళ్లప్రాయంగా ఖర్చు చేస్తారు. మీ కుటుంబీకులతో కలిసి ఆలయాలను సందర్శిస్తారు. కోర్టు కేసులు అనుకూలంగా పరిష్కారమయ్యే అవకాశం ఉంది. d **కర్కాటకం** : వస్త్ర, బంగారం, గృహోపకరణాలు, ఫ్యాన్సీ వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. శ్రీవారు, శ్రీమతి గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించే పరిణామాలు ఎదుర్కొంటారు. విదేశీయానం నిమిత్తం చేస్తున్న యత్నాలలో ఆటంకాలు తొలగిపోతాయి. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం అందుతుంది. e **సింహం** : పొదుపు పథకాల దిశగా మీ ఆలోచనలు ఉంటాయి. గతంలో విడిపోయిన భార్యభర్తలు కలిసే అవకాశం ఉంది. నిర్మాణ పనులలో నాణ్యతా లోపం వల్ల కాంట్రాక్టర్లకు చికాకులు తప్పవు. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. పాతమిత్రుల కలయికతో గత విషయాలు జ్ఞప్తికి వస్తాయి. f **కన్య** : వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి. స్త్రీలు అనవసరం విషయాల్లో జోక్యం చేసుకోవడం వల్ల భంగపాటుకు గురవుతారు. మొండి బాకీలు వసూలవుతాయి. ప్రతి విషయంలోను స్వయంశక్తినే నమ్ముకోవడం ఉత్తమం. సోదరీ, సోదరుల మధ్య ప్రేమానురాగాలు బలపడతాయి. ఆలయాలను సందర్శిస్తారు. g **తుల** : విద్యా సంస్థలలోని వారికి ఆందోళనలు తప్పవు. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు, జాయింట్ వ్యాపారస్తులకు శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ఐరన్, ఆటోమొబైల్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలలోని వారికి ఒత్తిడి పెరుగుతుంది. ఆత్మీయులకు మీ సమస్యలు తెలియజేయటం వల్ల ప్రయోజనం ఉంటుంది. h **వృశ్చికం** : రాజకీయాలలో వారికి ఊహించని అవరోధాలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి. ఒక స్థిరాస్తి అమర్చుకోవాలనే ఆలోచన బలపడుతుంది. ఉద్యోగస్తుల్వె అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలకు షాపింగ్‌లో ఏకాగ్రత అవసరం. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం. i **ధనుస్సు** : విదేశీయానం కోసం చేసే యత్నాలు కలిసి వస్తాయి. ఉద్యోగస్తులు సభ, సమావేశాలలో పాల్గొంటారు. రావలసిన ధనం చేతికి అందుతుంది. వాహనం నడుపుతున్నప్పుడు మెళకువ అవసరం. వైద్యులకు శస్త్ర చికిత్స చేయునపుడు ఏకాగ్రత చాలా అవసరం. హోటల్, తినుబండారాల వ్యాపారస్తులకు సంతృప్తి కానవచ్చును. j **మకరం** : వృత్తిపరమైన ప్రయాణాలు అధికమవుతాయి. స్త్రీలకు ప్రకటన పట్ల ఆసక్తి పెరుగుతుంది. రిప్రజెంటేటివ్‌లు, ఉపాధ్యాయులకు ఒత్తిడి, త్రిప్పట అధికమవుతాయి. కీలకమైన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల కష్టాలను ఎదుర్కొంటారు. దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. k **కుంభం** : మీ కళత్ర మొండివైఖరి మీకెంతో చికాకు కలిగించగలదు. బ్యాంకింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. మీ భవిష్యత్ ప్రణాళికలను ఎవరితోనూ చర్చించవద్దు. పుణ్య కార్యక్రమాల మీద మక్కువ పెరుగుతుంది. L **మీనం** : ఆర్థిక కార్యకలాపాలు మీ యొక్క స్వయంపాలన వలన సానుకూలం కాగలవు. ఐరన్, ఆటోమొబైల్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలోని వారికి ఒత్తిడి పెరుగుతుంది. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. స్థిర చరాస్తుల వ్యవహారాలు, మీ పాత సమస్యలు త్వరలోనే ఓ కొలిక్కి వస్తాయి.

# హెచ్‌పిసిఎల్ ఆధ్వర్యంలో వృక్షా బంధన్

- పర్యావరణ పరిరక్షణలో హెచ్‌పిసిఎల్ స్త్రీ సభ్యులు - రాఖీ కట్టి పర్యావరణ స్ఫూర్తిని చాటారు

ములగాడ (విజయభాను న్యూస్): హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ విశాఖ్ రిఫైనరీ ఆధ్వర్యంలో పర్యావరణ చ్కెతన్యాన్ని పెంపొందించే విధంగా వృక్షబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం యారడ పార్క్ ఉన్న హెచ్‌పిసిఎల్ ఉద్యోగుల నివాసగృహాల సముదాయంలో వృక్షానికి హెచ్‌పి స్త్రీ సభ్యులు, ఉద్యోగులు, మహిళలు రాఖీ కట్టారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. వృక్షాలు తమను రక్షిస్తాయని, వృక్షాలను తాము రక్షిస్తామన్నారు. మానవునికి వృక్షాలతో విడదీయరాని అనుబంధం ఉందని అన్నారు.

ఈ సందర్భంగా హెచ్‌పిసిఎల్ సిజిఎం కె.నగేష్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు, పర్యావరణ పరిరక్షణకు వృక్షాలు ఎంతో అవసరమన్నారు. పర్యావరణ పరిరక్షణ నినాదంతో, పర్యావరణ సంరక్షణ బాధ్యతను స్వీకరిస్తూ, వృక్ష పరిరక్షణ నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇప్పటికే హెచ్‌పిసిఎల్ ప్రాంగణంలో, ఉద్యోగుల నివాస గృహాల సముదాయం వద్ద వైవిధ్యత కలిగిన వృక్షాలను పెంచడం, సంరక్షించడం జరుగుతోందన్నారు. దశాబ్దాలుగా ప్రాణవాయువును అందిస్తున్న చెట్టుకు హెచ్‌పి స్త్రీ మహిళలు రాఖీని కట్టి తమకు ప్రకృతి పై ఉన్న ప్రేమను చాటారన్నారు.



# విద్యార్థిదశ నుండే ప్రజాస్వామ్య విలువలు అవసరం




గాజువాక (విజయభాను న్యూస్): విద్యార్థి దశ నుండే ప్రజాస్వామ్య విలువలను పెంపొందించుకోవాలని విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ 5వ జోన్ జోనల్ కమీషనర్ ఆర్ జి వి క్రిష్ణ తెలిపారు. స్థానిక ఎన్ ఏ డి జంక్షన్, మర్రిపాలెం రోడ్డు దగ్గర గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో జరిగిన విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఎన్నికైన విద్యార్థులకు బడ్జెస్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలు, క్రమ శిక్షణ అల వరుచుకోవాలని ఉన్నతమైన భావి భారత పౌరులుగా తయారవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమానికి గౌరవ అతిథిగా శ్రీ చైతన్య విద్యాసంస్థల విశాఖ పట్నం సిటీ రీజనల్ ఇంచార్జ్ వై ఆశిబాబు పాల్గొని మాట్లాడుతు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ఆవశ్యకత, ఆదర్శ నాయకులు లక్షణాలు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జె.మహేష్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంక్షలు చదువుతో పాటుగా సామాజిక బాద్యతను విలువలను పెంపొందించే విధంగా ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను పాఠశాల అకడమిక్ లో చేర్పించడం తెలిసిందని చెప్పారు. ఈ కార్చక్రమంలో డీన్. టి. సురేష్ , " సి " బ్యాచ్ ఇంచార్జ్ సాంబయ్య, ప్రేమరి ఇంచార్జ్ సోనియా, వైదేవి ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# గెమ్మెల భీమరాజు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



అనంతగిరి, విజయభాను న్యూస్ : అనంతగిరి.. టోకురు పంచాయతీ దొరగుడ గ్రామంలో సీపీఎం పార్టీ టోకురు శాఖ కార్యదర్శి 75వ స్వాతంత్ర్యం ఉత్సవాల్లో భాగంగా దొరగుడ గ్రామంలో శాఖ కార్యదర్శి గెమ్మెల భీమరాజు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టోకురు సర్పంచ్ కిల్లో మోస్య హజరు అయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేసి మనకు స్వాతంత్ర్యం తీసుకొచ్చారని వారి పోరాట ఫలితం ఫలాలు నేడు మనం అందరం అనుభవిస్తున్నా మని అన్నారు ప్రస్తుతం భారత రాజ్యాంగం పై పెద్ద ఎత్తున దాడి జరుగుతోందని రాజ్యాంగం కాపాడాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని తెలిపారు కొంత మంది రాజకీయ లబ్ధి కోసం మేమే అసలైన దేశ భక్తులమని ప్రచారం చేసుకుంటూ, కులమతాల మద్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇటువంటి వారి పై మనం అప్రమత్తంగా ఉండాలని కోరారు ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు కిల్లో స్వామి మల్లన్న ప్రశాంత్, రమేష్, రామచందర్ ,ఆశా వర్కర్ సీతమ్మ, అంగన్వాడీ ఆయా పారమ్మ, దొరగుడ యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఐ.పోలవరం మండలంలో సాయిరామ్ విద్యానికేతన్ ఆధ్వర్యంలో
# ఘనంగా విద్యార్థులు హర్ ఘర్ తిరంగా యాత్ర




ఐ.పోలవరం (విజయభాను న్యూస్) : బ్రిటిష్ తెల్ల దొరల కబంధహస్తాల నుండి భరతమాతకు విముక్తి లభించి 75 సంవత్సరములు పూర్తి అవుతున్న సందర్భముగా స్వాతంత్ర వేడుకలను ఐ.పోలవరం మండలం లో ఘనంగా నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా 200 మీటర్ల పొడవైన జాతీయ జెండాతో ఐ పోలవరం మండలం గుత్తినదీవి సాయిరామ్ విద్యానికేతన్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీగా హర్ ఘర్ తిరంగా యాత్ర ను శనివారం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు 200 మీటర్లు జాతీయ పతాకం తో పురవీధుల్లో నిర్వహించిన ర్యాలీ అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం స్కూల్ ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిరామ్ విద్యా నికేతన్ కరస్పాం డెంట్ సలాది శ్రీనివాస్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో దాదాపు 3 లక్షల మంది స్వాతంత్ర్య సమరయోధులు అసువులు బాసారని, స్వాతంత్రసమరయోధులను స్మరించుకోవడం, ప్రతి భారతీయుణ్ణి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి అందరిలోనూ దేశభక్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని, దేశం పట్ల మనకున్న ప్రేమను, భక్తిని చాటాలనిఅన్నారు.ఎందరో వీరుల త్యాగఫలమే నేటి ఈ శ్వేచ్చ కు కారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొక్కా లక్ష్మీనారాయణ, బొంతు కనకారావు ,నాటి ధనరాజు, రెళ్ళ గంగాధరం, కంతేటి కుమార్, చోడిశెట్టి సురేష్, రాయపురెడ్డి భైరవ మూర్తి, పేరభత్తుల రామకృష్ణారావు, చిరంజీవి మార్కండేయ ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## దిశ నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన
# జిల్లా ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు

### 2.73 కోట్ల వ్యయంతో G+1 ప్రణాళిక, అధునాతన సౌకర్యాలతో పోలీస్ స్టేషన్ నిర్మాణం



కాకినాడ (విజయభాను న్యూస్) :స్థానిక కాకినాడ 3వ పట్టణ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న ట్రాఫిక్ పార్క్ ప్రాంగణంలో ఇటీవలే మంజూరు కాబడిన దిశ నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి ఈ రోజు జిల్లా రవీంద్రనాథ్ బాబు, శంకు స్థాపన చేశారు. దిశ చట్టం స్ఫూర్తి మరియు ఆశయాలకు అనుగుణంగా ఈ నూతన దిశ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఎస్‌పి తెలియజేసారు. ఈ పోలీస్ స్టేషన్ 2.73 కోట్ల వ్యయంతో G+1 ప్రణాళికతో, అధునాతన సౌకర్యాలతో, పోలీస్ స్టేషన్ కు వచ్చే మహిళా బాధితులు, ఫిర్యాదుదారుల కొరకు కౌన్సెలింగ్ రూమ్, వెయిటింగ్ హాల్, ఫీడింగ్ రూమ్, టాయిలెట్లు, ఇతర అన్ని మౌలిక వసతులతో పోలీస్ స్టేషన్ లో అధికారులు మరియు సిబ్బంది అందరూ ప్రశాంత పని వాతావరణంలో ఉండేలా ఈ దిశ పోలీస్ స్టేషన్ నిర్మాణం జరగ్నునట్లు తెలియజేసారు. ఈ దిశ పోలీస్ స్టేషన్ నిర్మాణం పోలీస్ హౌసింగ్ బోర్డు వారి అధ్వర్యంలో జరుగుతుందని, త్వరలో పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం పూర్తవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీనివాస్, దిశ సుంకర మురళీ మోహన్, కాకినాడ .భీమారావు, వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ .మురళీ కృష్ణ రెడ్డి, .అప్పారావు, దిశ ఇన్స్పెక్టర్ .రాజశేఖర్, పట్టణ ఇన్స్పెక్టర్ లు, మహిళలు సచివాలయ మహిళా పోలీసులు, హౌసింగ్ బోర్డు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయం

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్




మాకవరపాలెం(విజయభాను న్యూస్): సమస్యల పరిష్కారానిమే ధ్యేయమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మాకవరపాలెం మండలం బూరుగుపాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలన్ని 95 శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పార్టీలు, కుల, మతాలు చూడకుండా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణ, మండల వైసిపి అద్యక్షులు రుత్తల వాసు, మండల వైసిపి అధికార ప్రతినిధి భీమిరెడ్డి గోవిందరావు , మండల ముఖ్య నాయుకులు, స్థానిక సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ శ్రీ శ్రీ సత్తమ్మ తల్లి అమ్మవారికి 1116 బిందులతో క్షీరాభిషేకం



గాజువాక (విజయభాను న్యూస్ ): జీవీఎంసీ 65వ వార్డు లో కొలువై ఉన్న సత్తెమ్మ తల్లి గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో సత్తమ్మ తల్లికి 1116 బిందులతో వైభవంగా క్షీరాభిషేకం చేయడం జరిగింది. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ సత్తమ్మ అమ్మవారని ప్రతి సంవత్సరం ఈ అమ్మవారి పండగ గాజువాక ప్రజలందరూ ఎన్నో సంవత్సరాల నుండి జరుపు కుంటారని అన్నారు. అంతేకాకుండా రెండు సంవత్సరాల నుంచి కరోనా మహమ్మారి వల్ల అమ్మవారి పండగ జరుపనందువలన ఈ సంవత్సరం భారీ ఎత్తున అమ్మవారి పండుగను ఆగస్టు 21వ తేదీ ఆదివారం ప్రధాన పండుగ అమ్మవారి ఘట్టాల ఊరేగింపు తప్పుడు గుళ్ళు రంగ రంగ వైభవంతో జరిపిస్తారని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారి కృపకు పాత్రులు కావాలని అన్నారు . ఈ కార్యక్రమంలో 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నర్సింగ్ పాత్రుడు. వైసిపి ఇన్చార్జ్ దొడ్డి రమణ. మద్దాల అప్పారావు, ఆలయ కమిటీ సభ్యులు సూరిశెట్టి శివ, కాండ్రేకుల హరినాథ్ ,బిసిటీ సింహాచలం నాయుడు, మల్ల నరసింగరావు ,శరగడం కోటి, మల్ల ఆదినారాయణ, శరగడం వెంకటరమణ, పెతకం శెట్టి భోగ అప్పారావు, మొల్లేటి రామప్పలనాయుడు, కొయిలాడ పెద్ద అప్పారావు, కొయిలాడ రమణ, మళ్ల సత్తిబాబు, కొయిలాడ కుమార్ , కాండ్రేకుల శివ మంత్రి మంజుల, గుణ శీను, పిట్టా ప్రకాష్ రెడ్డి , రాంబాబు దేవుళ్ళు శ్రవణ్ కుమార్ ,దొడ్ల జగదీష్, పిలా రామకృష్ణ కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ కళాశాల ఆధ్వర్యంలో 'ఫ్రీడమ్ వాక్' ర్యాలీ




ములగాడ (విజయభాను న్యూస్): ఆజాది కా అమృత మహోత్సవంలో భాగంగా సెయింట్ ఆన్స్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం ఫ్రీడమ్ వాక్ పేరుతో పారిశ్రామిక ప్రాంతంలో భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీని ప్రముఖ కవి, రచయిత కరకు సత్తిరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రజలంతా సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు. యువత స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.గౌరవ అతిథిగా పాల్గొన్న సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి మాట్లాడుతూ- ర్యాలీ ద్వారా ఐక్యత, సమగ్రత పెరుగుతాయని ,విద్యార్థుల్లో దేశభక్తి అల పడుతుందన్నారు. అనంతరం ర్యాలీ ఇండస్ట్రియల్ కాలనీ, రామకృష్ణాపురం, శ్రీహరిపురం, బర్మా కాలనీ, జవహర్ నగర్ల మీదుగా కళాశాలకు చేరుకుంది. విద్యార్థులు భారత్ మాతాకీ జై, వందేమాతరం అంటూ నినాదాలు ఇచ్చారు. ర్యాలీని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి ముందుకు నడిపించారు. ర్యాలీలో ఎన్.సి.సి. క్యాడెట్స్, జాతీయ సేవా పథకం కార్యకర్తలు, విద్యార్థులు, అధ్యాపకులు అంతా కలిపి సుమారు 1200 మంది పాల్గొన్నారు. ర్యాలీ కి సుధ, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు సమన్వయ పరిచారు. ఈ ర్యాలీకి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

# అంగన్వాడీ భవన నిర్మాణానికి రూ.1.12కోట్లు మంజూరు

### మాకవరపాలెం ఎంపీపీ రుత్తల సత్యనారాయణ



మాకవరపాలెం (విజయభాను న్యూస్) : అంగన్వాడీ కేంద్రాలకు నాడు నేడు పథకం ద్వారా నూతన భవన నిర్మాణాలకు రూ.1.12కోట్లు మంజూరు అయినట్లు మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏడు అంగన్వాడీ కేంద్రాలకు ఒక్కొక్క భవన నిర్మాణానికి రూ.13.50లక్షల రూపాయలు, మౌలిక సదుపాయాలకు రూ.2.50లక్షల చొప్పున నిధులు మంజూరు అయినట్లు చెప్పారు. ఏళ్ల తరబడి అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలకు నాడు నేడు పథకం ద్వారా వసతి సమస్య తీరుతుందన్నారు.

అదే విధంగా అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిం చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. మండలంలో వజ్రగడ, బయ్యవరం, ఎన్‌జి ఆర్‌పి అగ్రహారం, గిడుతూరు, రాచపల్లి, రామన్నపాలెం, తామరం అంగన్వాడీ కేంద్రాలకు భవన నిర్మాణాలను చేపట్టనున్నామన్నారు. పనులు పారదర్శకంగా జరిగేందుకు కమిటీలను ఏర్పాటు చేసి వాటి ఆధ్వర్యంలో భవన నిర్మాణాలను చేపట్టేం దుకు ఐసిడిఎస్ అధికారులు చర్యలు చేపడుతున్నారని ఆయన తెలిపారు.

## ముమ్మిడివరం వద్ద అక్రమ రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు

ముమ్మిడివరం : ముమ్మిడివరంలో భారీ అక్రమ రేషన్ బియ్యం పోలీసులు పట్టుకున్నారు వివరాలలోకి వెళితే గుంటూరు నుండి కాకినాడ పోర్ట్ కు 31 టన్నుల అక్రమ రేషన్ బియ్యం తరలిస్తుండగా ముమ్మిడివరం వద్ద పోలీసులు పట్టుకున్నారు.లారీ సీజ్ చేసి డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# వేడుకగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం సందర్భంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ వేడుకగా నిర్వహించారు.

ముందుగా శ్రీ స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తును వివిధ రకముల సుగంధ భరితమైన పుష్పము లతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీ నులు గావించి వేద పండితుల మంత్రో చ్చరణ, మంగళ, వాయిద్యాల నడుమ తూర్పు రాజగోపురం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఈ కార్యక్రమంలో సూపరిం టెండెంట్ రమణ వేదపండితులు, అర్చకులు మరియు దేవస్థానం అధికారులు,సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలను మర్చిపోకండి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అక్కయ్యపాలెం వాగ్దేవి స్కూల్లో భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం కమిటీ వారి ఆధ్వర్యంలో ఆజాదిక అమృత మహోత్సవ్ మరియు ఘర్ ఘర్ తిరంగా హర్ ఘర్ తిరంగా పేరున చక్కని దేశభక్తి కార్యక్రమం నిర్వహించడం అయినది ముందుగా వాగ్దేవి పాఠశాల భవనం పైన జెండా ఎగరవేసి వందనం సమర్పించినాము.

అనంతరం నిర్వహించిన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత్ వికాస్ పరిషత్ ప్రాంత అధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకు రావడంలో పరిపూర్ణమైన జీవితాలను అర్పించిన మహనీయులను వారు చేసిన త్యాగాలను మరచిపోకూడదన్నారు. యావత్తు భారతావని గర్వించదగ్గ మహాత్మా గాంధీని జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యను సదాస్మరించుకోవాలన్నారు కార్యక్రమానికి సమాధ్యక్షులుగా సంస్థ అధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు సార థ్యం వహించగా...

జాతీయ స్థాయి ప్రతినిధి రమేష్ చంద్ జైన్, క్షేత్రస్థాయి ప్రతినిధి ఎం వివి సత్యనారాయణ, బీవీపీ నారీ శాఖ కార్యదర్శి ఎం శ్రీ లక్ష్మి శైలజ, ప్రోగ్రాం కన్వీనర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, కోశాధికారి జి ఎస్ వి మాణిక్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

## మూడవరోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్



ఇంజరం (విజయభాను న్యూస్) :తాళ్లరేవు మండలం ఇంజరం పంచాయతీ పరిధిలోని గ్రామాలలో మూడవరోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ శనివారం నిర్వహించారు. ఎంపీపీ రాయుడు సునీత గంగాధర్, జెడ్పీటీసీ దొమ్మేటి శామ్యూల్ సాగర్, పార్టీ రాష్ట్ర నాయకులు చింతలపాటి శ్రీనివాసరాజు ,సర్పంచ్ ముద్దన వెంకట శివరామప్రసాద్, ఎంపీటీసీ కోరుకొండ కిరణ్ కుమారి చంటి, గ్రామ కమిటీ కన్వీనర్ పేయ్యల కొండబాబు తదితర నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి వారి సమస్యలు తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాదా గోవిందకుమార్, సమాఖ్య మండల అధ్యక్షులు టిళ్ల పూడి నాగేశ్వరరావు, రెడ్డి సతీష్,పేంకే అర్జున్, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు , నాయకులు పాల్గొన్నారు.

## ఆజాది కా అమృత్యోత్సవాలలో భాగంగా టీడీపీ నాయకులు ర్యాలీ



భీమునిపట్నం : విజయభాను న్యూస్ ఆజాది కా అమృతో త్సవాలలో భాగంగా భీమిలీ నియోజకవర్గ. టి డి పి ఇన్ ఛార్జ్, కోరాడ రాజబాబు ఆధ్వర్యంలోజాతీయ జెండాలను పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. స్థానిక చిన్న బజార్ లో టి డి పి కార్యాలయం నుంచి పెద్దబజార్,గంటస్థంబం మీదుగా టీడీపీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం రాజబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య వచ్చి 75 ఏళ్ళు గడిచాయనీ, ఎందరోమహానుభావులు తమ ప్రాణాలనుసైతం లెక్కచేయకుండా మనకు స్వాతంత్ర్యం తెచ్చి పెట్టారనీ చెప్పారు. స్వాతంత్ర్య వేడుకలులో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలనీ కోరారు. అదేవిధంగా ప్రతీ వారు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలనీ కోరారు. రాష్ట్ర కార్యదర్శి గంటానూకరాజు మాట్లాడుతూ ప్రజలందరినీ ఆగస్టు 15 జరిగేటువంటి కార్యక్రమాల్లో అందరూ పాలుపంచుకోవాలని, ఈ ఉత్సవాలు ప్రజలందరూ ఘనంగా నిర్వహించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో 2వ వార్డ్ కార్పోరేటర్ గాడు చిన్ని కుమారిలక్ష్మి, 1వ డివిజన్ అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు, సత్య, టిడిపి సీనియర్ నాయకులు చిలకా నర్సింగరావు, బడిగంట నీలకంఠం, కురిమిన లీలావతి, గోడి అరుణ, బోయి రమాదేవి, పాసి నర్సింగరావు,కొక్కిరి అప్పన్న,కనకల అప్పలనాయుడు టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు చింతాడ మోహన్ రావు అధ్యక్షతన

# బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం






విశాఖపట్నం (విజయభాను న్యూస్) : బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు చింతాడ మోహన్ రావు అధ్యక్షతన బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఆజాదీ కా అమృత్ మహోత్సవం ను పురస్కరించుకొని మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఎగురవేస్తూ బీచ్ రోడ్ లో ర్యాలీ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.వర జాకబ్, మైనారిటీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చా రాజు, వినీత్ జైన్, అమర్ కుమార్ జైన్, అమృత్ కుమార్ జైన్, మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ అంది, భారతి, మైనారిటీ మోర్చా జిల్లా కార్యదర్శి బాజిద్ బైగ్, పులి శామ్యూల్,ప్రకాష్ జైన్, నరేంద్ర కుమార్ జైన్ లు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మైనారిటీ మోర్చా రాష్ట్ర నాయకులు రాజబాబు, ఆల్బర్ట్ లు భారత్ మాతా కి జై, వందేమాతరం వంటి నినాదాలతో ర్యాలీని విజయవంతం చేశారు.

# శాంత కుమారి ఆధ్వర్యంలో ఆజాదికా 75వ గౌరవ యాత్ర విజయవంతం

- దుర్మార్గపు పాలనకు చరమగీతం పలకాలి - మరో స్వాతంత్ర్య పోరాటం అవసరం
- ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ నిర్వీర్యం చేస్తున్నారు - దేశాన్ని నరేంద్ర మోడీ..రాష్ట్రాన్ని జగన్ రెడ్డి అమ్మేస్తున్నారు
- బిజెపి పార్టీ వైసీపీ పార్టీ వలన గిరిజన అభివృద్ధి శూన్యం
- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమటి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంతకుమారి!




అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయవి (జయభాను న్యూస్) అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ మరియు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ ఆదేశాల మేరకు ఈరోజు అరకు వ్యాలీ నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచి పెంటశాంతకుమారి ఆధ్వర్యంలో. గిరిజన సాంప్రదాయ బద్ధంగా దింసా నృత్యంతో భాజభజంతులతో. అజాధిక గౌరవ75వ. యాత్ర ప్రారంభించడం జరిగింది ఈ గౌరవ యాత్ర అరకు వ్యాలీ ఎన్టీఆర్ మైదానం నుండి డుంబ్రిగూడగూడా మండలము అరుకు సంత బయలు వరకు నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా దేశంలో, రాష్ట్రంలో దుర్మార్గపు పాలనకు చరమగీతం పలకాల్సిన అవసరం ఉందని . శాంత కుమారి స్పష్టం చేశారు. దేశాన్ని నరేంద్ర మోడీ..రాష్ట్రాన్ని జగన్ రెడ్డి అమ్మేస్తున్నారని ఈ పరిస్థితుల్లో మరో స్వాతంత్ర్య పోరాటం అవసరమని అన్నారు. ఆజాదీ కా గౌరవ యాత్రను అరకు వ్యా లి. నియోజకవర్గంలోని మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా. శాంత కుమారి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తయిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తోందని తెలిపారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వ పాలనలోనే దేశం అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీలు అధికారం కోసమే రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ ప్రధాని నరేంద్ర మోడీ నిర్వీర్యం చేస్తుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల ఆస్తులు అమ్మేపనిలో నిమగ్నమయ్యారని. శాంతకుమారి దుయ్యబట్టారు..

గిరిజన ప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కొరత గిరిజన యువతకు ఉద్యోగాలు కల్పించడము రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. పాఠశాలల్లో కళాశాలలో డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయులు లెక్చరర్స్ అధ్యాపకులు నియమించలేదు గిరిజన విద్యార్థిని విద్యార్థుల పరిస్థితి ఆగమచార్యంలో ఉంది.

నరేంద్ర మోడీ, జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్. నిత్యవసర సరుకులు ధరలు ఆకాశము లాంటిది గిరిజనులకు మంచినీరు రహదారి వైద్య విద్య అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యారు. దేశంలో రాష్ట్రంలో ఆ టెక్స్ ఈ ట్యాక్స్ బాదుడే బాదుడు జీఎస్టీ బాదుడే బాదుడు సామాన్య ప్రజలకు నట్టేట ముంచుతున్న ప్రభుత్వాలు వీటన్నిటికీ కాంగ్రెస్ పార్టీ తిప్పి కొట్టడానికి సామాన్య ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా పోరాటలు. చేయడానికి సిద్ధంగా ఉంది ఈ కార్యక్రమంలో అరకు వేలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయి మోహన్ రావు. అనంతగిరిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంచడి కృష్ణ పెదబయలు మండల అధ్యక్షుడు కొర్ర కోమటి. డుంబ్రిగూడ మండల అధ్యక్షుడు గొల్లూరి దయానిధి హుకుంపేట మండల అధ్యక్షుడు పూజారి రామారావు ముంచంగిపుట్ మండల అధ్యక్షుడు వేంగడ నీలకంఠం. అరకు వేలి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గొల్లూరి పద్మ. హుకుంపేట మండల జిల్లా ఉపాధ్యక్షురాలు సిదారిరాద లక్ష్మి సీనియర్ నాయకులు శెట్టి భగత్ రాం కొర్ర పోతురాజు జంపరంగి వెంకట్ బాబు ఉబ్బేటి నాగేశ్వరరావు. కోర్రా రఘురాం. బాకా సులోచన మజ్జి ఆద్దు. జన్ని బాబురావు . సిదరీ లింగన్నపెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు మహిళలు యువత పాల్గొన్నారు .

## ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వాటర్ ప్యాకెట్లు సీజ్



భీమునిపట్నం : విజయభాను న్యూస్ జీ వీఎంసి భీమిలీ జోన్ 1 పరిధి ,వలందపేటలో ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద శనివారం విశాఖ నుంచి వచ్చే వాహనాలు తనిఖీ లో భాగంగా ఒక వాహనంలో 50,000 వాటర్ ప్యాకెట్లు తరలిస్తుండగా పట్టుకుని సీజ్ చేసి అందులో ఉన్న నీటిని నమ్మివానిపేట వద్ద ఉన్న కంపోస్ట్ నందు ఉన్న మొక్కలుకు వేసినట్లు భీమునిపట్నం జోనల్ కమీషనర్ ఎస్.వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకసారి ఉపయోగించే ప్లాస్టిక్ ను జివిఎంసి పరిధిలో పూర్తిగా నిషేదించామనీ, ఒకవేళ ఎవరైనా వాడితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా నేటినుండి మూడురోజుల పాటు విశాఖ బీచ్ రోడ్డులో గల విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా నో ప్లాస్టిక్ ఎక్స్పో ఏర్పాటు చేసామనీ,ప్లాస్టిక్ బదులుగా వాడే వస్తువులు అమ్మకం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్ స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు జీ వి సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఆజాది కా అమృత్యోత్సవాలలో భాగంగా తాటితూరు విద్యార్థుల ర్యాలీ

భీముని పట్నం : విజయభాను న్యూస్ భీమిలీ మండలం తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆజాది కా అమృత్తోత్సవాలలో భాగంగా గ్రామ వీధుల్లో భారత్ మాతాకీ, జై బోలో స్వతంత్ర భారత్ కి, జై జవాన్, జై కిసాన్, స్వరాజ్యం నా జన్మ హక్కు అంటూ పురవీధుల్లో నినాదాలు చేస్తూ గ్రామంలోని ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవం పట్ల అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం లో తాటితూరు స్కౌట్ విద్యార్థులు, విద్యార్థిని ,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు శిరిగిడి ఈశ్వరరావు , పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సరగడ రవి ర్యాలీలో పాల్గొని ప్రజలందరికీ పంచాయతీ తరపున అవగాహన కల్పించారు.

# "హర్ ఘర్ తిరంగా" ప్రచారించాలి

## అమరవీరుల త్యాగానికి గుర్తుగా "హర్ ఘర్ తిరంగా" ఆచరణ

**- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ**




విశాఖపట్నం (విజయభాను న్యూస్) :ఎంతో మంది స్వాతంత్ర అమరవీరుల త్యాగానికి గుర్తుగా "హర్ ఘర్ తిరంగా" ఆచరణ దేశ భక్తిని పెంపొందిస్తుందని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. శనివారం ఎన్ఏడి కొత్త రోడ్డు వద్ద, ఎన్ఎస్టిఎల్ వారి ఆధ్వర్యంలో "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్"లో భాగంగా "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని, ఎన్ఎస్టిఎల్ వద్ద మొక్కలను నాటి అనతంరం మారియట్ హోటల్ వరకు ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర ఉద్యమంలో వీర మరణం పొంది మనకు స్వాతంత్రాన్ని అందించారని, వారిని గుర్తించుకోవలసిన అవసరం వుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు దేశభక్తిని పెంపొందించే విధంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలని ఇదే మన దేశానికి మనం ఇచ్చే గౌరవమని తెలిపారు. అనంతరం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో "హర్ ఘర్ తిరంగా" లో భాగంగా జాతీయ జెండాను కమిషనర్ స్వయంగా కట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్టిఎల్ అధికారులు, వారి కుటుంబ సభ్యులు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, డి.ఇ.లు సత్యనారాయణ, మాధవ్, శానిటరీ సూపర్వైజర్ అప్పారావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గీతం అధ్యాపకులు హర్‌ఘర్‌కా తిరంగా ర్యాలీ




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : అజాదీకా అమృత్ మహోత్సవ్ లో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఆగష్టు 1వ తేదీ నుంచి నిర్వహిస్తున్న కార్యక్రమాలలో బాగంగా గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఇసిఈ విభాగం శనివారం జాతీయ పతాకాన్ని చేత బూని ఇసిఈ అధ్యాపకులు భారీ ర్యాలీ నిర్వహించారు గీతం ఇసిఈ విభాగం అధపతి ప్రొఫెసర్ జె.బి.సెవెన్తలైన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, ప్రొఫెసర్ పి.వి.వై. జయశ్రీ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు భారత మాతాకీ జై, హర్‌ఘర్‌కా తిరంగా తదితర నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు. భారత స్వాతంత్ర 75 ఉత్సవాలు సందర్భంగా ఇప్పటికే ప్రత్యేకంగా పుస్తక ప్రదర్శన, గాంధీ మ్యూజియం సందర్శన, వ్యాస రచనవంటి కార్యక్రమాలను నిర్వహించారు.

# విశాఖ జూ పార్క్‌లో గీతం ఉచిత వైద్యశిబిరం



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గీతం దంత వైద్య కళాశాల మరియు ఆస్పత్రి ఆధ్వర్యలో శనివారం స్థానిక సాగర్ నగర్ ఇందిరాగాంధీ జూ పార్క్‌లో గీతం ఉచిత దంత వైద్య శిభిరాన్ని నిర్వహించింది. ఈ ఉచిత దంత వైద్య శిభిరంలో దాదాపు 150 మంది పాల్గొని దంత పరీక్షలు చేయించుకున్నారు.

గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ బి.సునిల్, డాక్టర్ మృదుల, డాక్టర్ కృష్ణసాయి, డాక్టర్ బి.మేనకారెడ్డి, డాక్టర్ డి.మనీష, డాక్టర్ కె.నికిల, డాక్టర్ కె.ఆర్.రెడ్డి, డాక్టర్ నిఖిలనాయుడు, తదితరులు పాల్గొన్నారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు, బిపి, సుగర్, దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి జూ కోఆర్డి నేటర్ డాక్టర్ ఎస్.నందిని, ఎ.యజ్ఞపతి, ప్రజా సంబంధాల అధికారి టి.సిహెచ్.వి. రమణ, కో ఆర్డినేటర్‌గా కె.ముత్యాల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి మరోసారి కరోనా పాజిటివ్

ఢిల్లీ: కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ(75) మళ్లీ కరోనా బారిన పడ్డారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ఎంపీ, కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇంచార్జ్ జైరామ్ రమేశ్ ట్విటర్ ద్వారా వెల్లడించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి బాగానే ఉందని, ప్రొటోకాల్ ప్రకారం హెూం ఐసోలేషన్‌లో ఉన్నారని జైరామ్ వెల్లడించారు. మరోవైపు కాంగ్రెస్ అధికారిక ట్విటర్ పేజీ సైతం ఈ విషయాన్ని తెలియజేస్తూ.. ఆమె త్వరగా కోలుకోవాలని ట్వీట్ చేసింది. ఇదిలా ఉంటే జూన్‌లో ఆమె కరోనా బారినపడిన సంగతి తెలిసే ఉంటుంది. ఆ సమయంలో కరోనా కారణంగా నేషనల్ హెరాల్డ్ కేసులో ఆమె ఈడీ ఎదుట హాజరు అయ్యేందుకు గడువు సైతం కోరారు. ఈలోపు కరోనాతో ఇబ్బందిపడ్డ ఆమెను గంగారాం ఆస్పత్రిలో చేర్పించారు కూడా. ఇదిలా ఉంటే.. ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ కీలక, అగ్రనేతలు వరుసగా కొవిడ్-19 బారినపడుతున్నారు. కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ హెడ్

# కోనసీమ అల్లర్లు దురదృష్టకరం

**- హింసకాండ కు సంబంధంలేని అమాయక యువతను కాపాడుతాం**

**- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఎంపీ(రాజ్యసభ) పిల్లి సుభాష్ చంద్రబోస్**



మండపేట(విజయభాను న్యూస్): కోనసీమ జిల్లా పేరు ఏర్పాటు అంశంలో చోటుచేసున్న హింసాకాండ కు సంబంధించిన అమాయక యువత ను కాపాడేందుకు ప్రయత్నం చేస్తున్నామని మండపేట నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్ ఛార్జ్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ లు పేర్కొన్నారు. మండపేట లోని విజయలక్ష్మి నగర్ లోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తోట, బోస్ లు సంయుక్తంగా మాట్లాడారు. మంత్రి పినిపే విశ్వరూప్, ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ ఇళ్ల ను ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేసిన వారిని కాకుండా ఎందరో అమాయకులు కూడా కేసుల్లో ఇరుకున్నారని పేర్కొన్నారు. అక్కడి కాపు, బీసీ కులాలు వారే కాకుండా ఇంకా ఇతరులు తమని ఆశ్రయించారన్నారు.

కోనసీమ అల్లర్లు కు సంబంధించిన ఉద్రిక్తత పరిస్థితుల్లో కొందరు ఏమి తెలియకుండానే బలి అయ్యారని పేర్కొన్నారు. క్షణికావేశంలో కొందరు యువకులు ఘటన లో పాల్గొన్నారని అయితే హింసలో మాత్రం చాలా మంది అమాయకులు లేరన్నారు.కాగా పోలీసులు ఈ కేసును చాలా నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసారని కితాబు ఇచ్చారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా పోలీసులు వ్యవహరించారని పేర్కొన్నారు. కాగా అల్లర్లు జరిగిన సమయంలో ఉద్దేశపూర్వకంగా హింస ను ప్రోత్సాహపరిచిన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని అందులో ఎలాంటి ఢోకా లేదన్నారు. అమాయకులను మాత్రమే తాము రక్షిస్తామని చెప్పారు. ఈ ఘటన అనంతరం పోలీసులు వెతుకుతూ ఉంటే ఇల్లు, ఊరు వదిలి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న కొందరు తనను, బోస్ ను ఆశ్రయించారన్నారు. స్వతహాగా బోసుకు తనకు బంధువులు, స్నేహితులు కోనసీమ లో ఎక్కువగా ఉన్నారన్నారు. వారంతా తమ పిల్లల చదువులు కోసం ఆత్రుత పడుతూ తమ వద్ద ఆవేదన వ్యక్తంచేశారన్నారు. ఉజ్వల భవిష్యత్ ఉన్న ఈ యువకులు ఈ కేసుల్లో ఇరుక్కున్నారని పేర్కొన్నారు. వారి కోసం తాము ముఖ్యమంత్రి జగన్ ను కలిసి ఇక్కడి వాస్తవాలు తెలియజేస్తామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో విధ్వంసం ప్రోత్సహించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అదే సమయంలో ప్రేరేపిత ఉద్రేకానికి లోనై వెళ్లిన వారి అంశం లో ఆలోచన చేస్తున్నామని చెప్పారు.

ఇప్పుడు పశ్చాత్తాపం పడుతున్న కుటుంబ ల కోసం వారికి అండగా నిలుద్దామని పేర్కొన్నారు. వాస్తవానికి ఆ రోజు కోనసీమ సమితి వినతిపత్రం ఇచ్చే ఉద్దేశ్యం తో వెళితే ఆ గుంపు లో అసాంఘిక శక్తులు చొరబడ్డారని పేర్కొన్నారు. తాము అప్పుడే ఈ అంశాన్ని లేవనెత్తి అక్కడికి వెళ్లాలని అనుకున్నామని కాగా పరిస్థితి మరింత ఉద్రిక్తత కు దారి తీస్తుందని ఆలోచించి సంయమనం పాటించామని స్పష్టం చేశారు.

ఇప్పుడు ఈ అంశంలో అమాయకులను రక్షించేందుకు తాము కృషి చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. సి ఎం ను కలిసి ఈ కుటుంబ లకు న్యాయం చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నుక దుర్గా రాణి, వైఎస్సార్సీపీ నేతలు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి,ముమ్మిడివరపు బాపిరాజు, వల్లూరి రామకృష్ణ, రెడ్డి రాధాకృష్ణ,పెంకే గంగాధర్, సాధనాల శివ భగవాన్, పిల్లా వీరబాబు,పోతంశెట్టి ప్రసాద్, పలివేల సుధాకర్,చోడే సత్య కృష్ణ,మీగడ శ్రీనివాసరావు,పిల్లి గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ జూ లో అంతర్జాతీయ
# తోడేలు దినోత్సవం



మధురవాడ (విజయభాను న్యూస్) : అంతర్జాతీయ తోడేలు దినోత్సవం సందర్భంగా శనివారం విశాఖ ఇందిరా గాంధీ జంతు ప్రదర్శన శాల లో ఆన్లైన్ వెబినార్ నిర్వహించారు. తోడేలు పరిరక్షణ కోసం ఎదురయ్యే సమస్యలు మరియు సవాళ్లు అంశం పై డా. హేమసింగ్ గెహ్లాట్, డైరెక్టర్, వైల్డ్ లైఫ్ రీసెర్చ్ & కన్జర్వేషన్ అవేర్నెస్ సెంటర్, జై నారాయణ్ వ్యాస్ యూనివర్సిటీ, జోధ్పూర్ తోడేళ్ళు గురించి వివిధ ఆసక్తికర విషయాలు తెలియజేశారు. భారతదేశంలో ప్రస్తుతం సుమారు 3150 తోడేళ్ళు మాత్రమే ఉన్నాయని, భవిష్యత్తులో పులులు లాగే తోడేళ్ళు కూడా అంతరించిపోయే స్థితికి చేరుకుంటున్నాయని అన్నారు. తోడేళ్ళు ఎలాంటి ప్రదేశాల్లో ఎక్కువగా నివసిస్తాయో, వాటి స్వరూపం మరియు ప్రవర్తన గురించి అలాగే తోడేళ్ళ సంఖ్య తగ్గిపోవడానికి గల కారణాలు తెలియజేసారు. అనంతరం తోడేలు ఎనోజర్ వద్ద కీపర్స్ టాక్ నిర్వహించారు. ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలలోని తోడేళ్ళ జంట యువరాజ్, అవంతిక గురించి సంబంధిత కీపర్ సందర్శకులకు వివరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వాటి రక్షణ ఏ విధంగా ఉంటుంది, వాటి ఆహారపు అలవాట్లు లాంటి ఎన్నో వివరాలు వివరించారు. కార్యక్రమంలో జూ సిబ్బంది పాల్గొన్నారు



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com